కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ బాలకృష్ణ రెడ్డి చేరిక

నవతెలంగాణ- హన్వాడ



మండలంలోని దాచకపల్లి బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ బాలకృష్ణ రెడ్డి మరియు వారి అనుచరులతో ఆదివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దాచకపల్లి వెంకటమ్మ కుంట తండా దయ్యాల మరితండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత నిజమైన ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఓటు వేసి గెలిపిస్తే పాలమూరు అభివృద్ధి ఎంతో జరుగుతుందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, నవనీత, నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నమ్మిన తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించండి :ఐఎన్‌టీయూసీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించిన బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తమ ఓటు ద్వారా ఓడించాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మిక చట్టాలను యాజమాన్యాలకి అనుకూలంగా మార్చారని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా తెచ్చి, కార్మిక హక్కులను హరించారని, రోజుకు 178 రూపాయలు కనీస వేతనం ఉండాలని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి కార్మిక వర్గాన్ని అన్యాయం చేయడమేనని అన్నారు. బిజెపిని ఓడించి, కాంగ్రెస్ గెలిపించాలని కోరారు. సమావేశంలో ఐఎన్టీయూసీ టౌన్ అధ్యక్షుడు ఎండి బాబు మియా, మహేష్ కుమార్ రాజు, సత్యం ,ఎంరాజు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటా, ఓటు హక్కు సద్వినియోగం కావాలి

- జిల్లా స్వీప్ అధికారి డా. సుమన్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ప్రతిఇంట ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్విప్ట్ అధికారి డాక్టర్ సుమన్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణం లోని అపార్ట్ మెంట్‌లో స్వీప్ ఓటింగ్ ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు "రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ (అపార్ట్ మెంట్లు, కాలనీల) వారికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.స్థానిక "కామాక్షి క్లీన్ సిటీ" అపార్ట్ మెంట్ లో జిల్లా స్వీప్ నోడల్ డా.శ్రీధర్ సుమన్ అధ్యక్షతన జరిగిన సమావే శంలో అపార్ట్ మెంట్ గృహ సముదాయ పౌరులకు భారత ప్రభుత్వం ఓటింగ్ కొరకు కల్పిస్తున్న ప్రత్యేక సదుపాయాల గూర్చి వివరించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి అపార్ట్ మెంట్ పౌరులచే ఓటింగ్ ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి ఇంటింటా విస్తృత ప్రచారం జరుగాలని అన్నారు.ప్రతీ పోలింగ్ కేంద్రంలో నీడ, తాగు నీరు, వీల్ ఛైర్, ర్యాంప్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని అన్నారు.ఎన్నికల పర్వం, దేశానికి గర్వం" అనే నినాదంతో ఓటర్లందరూ ఓటింగ్‌లో పాల్గొనేలా తమ బంధువులు,సమీప ఓటర్లను చైతన్యం చేయాలని అన్నారు.కార్యక్రమంలో అపార్ట్ మెంట్ బిల్డర్ రమణ, రాజేందర్ గౌడ్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అనీల్, మాసూం బాబా, సాధిక్ పాల్గొన్నారు

కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం

- ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థులు

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఇండిపెండెంట్ అభ్యర్థులు అబ్దుల్ రహీం, మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హల్ లో యూనైటెడ్ ముస్లిం అడ్వయిజరీ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి ఇంతియాజ్ మాట్లాడుతూ దేశం, జిల్లా అభివృద్ధి కోసం అడ్వయిజరీ ఫోరం విజ్ఞప్తి మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా తాను నామినేషన్ విత్ డ్రా చేసుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ తోనే దేశంలో అభివృద్ధి సాధ్యమని, అందువల్ల నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. చదువుతున్న యువత రాజకీయాల్లో వచ్చి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. మరో ఇండిపెండెంట్ అభ్యర్థి అబ్దుల్ రహీం మాట్లాడుతూ పార్లమెంట్ లో ముస్లింల గొంతుకను వినిపించడానికి నామినేషన్ వేసినట్లు తెలిపారు. నామినేషన్ విత్ డ్రా చేసుకొని కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ముస్లిం మైనార్టీల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం ఇండిపెండెంట్ అభ్యర్థులను పోరం ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు.సమావేశంలో ఫోరం కన్వీనర్ గులాం గౌస్, కోకన్వీనర్లు మీర్ షోయబ్ అలీ, హాజి సలీం, ముస్లిం సంఘాల ప్రతినిధులు అవద్ బిన్ బాహియాల్, ఎం.ఎ. మజీద్, మౌలానా నాసిర్ మజహరి, షేక్ సిరాజ్, ఇస్మాయిల్, హాఫిజ్ గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



మీ కష్టం వెనుక మీ తల్లితండ్రుల ఆశ ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని మెట్టు గడ్డ గ్రంథాలయాన్ని ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అందుకు మీరు చేసిన కృషి చాలా గొప్పదని ఆయన చెప్పారు. కొందరు మధ్యాహ్నం భోజనానికి పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిసి మే 1 నుంచి జూన్ చివరి వరకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేస్తామని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఉద్యోగార్థులు పడుతున్న సమస్యలు మాకు తెలుసు అని, సరియైన ప్లాట్ ఫాం దగ్గర వాటికి పరిష్కారం ఉంటుందని ఆయన చెప్పారు. పోటీ పరీక్షలకు తక్షణం అవసరమైన పుస్తకాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగార్థులకు జాబ్ క్యాలెండర్ ను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో లక్షల కొద్దీ ఉద్యోగాలు ప్రభుత్వ ప్రైవేటు రంగంలో రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా విద్యార్థులు చాలా నష్టపోయారని కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజా ప్రభుత్వం మీ ప్రతి సమస్య పరిష్కారం చేస్తామని ఆయన చెప్పారు. ఇప్పుడు ప్రధానంగా నిరుద్యోగ సమస్య మనముందు ఉందని, అందుకే మూతపడిన 3000 పాఠశాల లను ముఖ్యమంత్రి జూన్ లోనే తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి



మహబూబ్ నగర్ : దేశంలో గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి . అన్నారు. జిల్లా కేంద్రం లోని పార్లమెంట్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు లింగం నాయక్ అధ్యక్షతన పార్ల మెంటరీ బంజారా, ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులను ఎస్టీజాబితాలో చేర్చి, రిజర్వేషన్లు కల్పించింది దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీయేనని గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నదని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. నేను తండాల్లో పర్యటించినప్పుడు ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లే కనిపిస్తున్నాయని అన్నారు. పదేళ్లలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చెప్పకుండా దేవుళ్ల పేరుమీద ఓట్లు అడుగుతున్నదని అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనులకు చేసిందేమిలేదన్నారు. శ్రీరామ మందిరం ప్రతిష్ఠకు, పార్లమెంట్ భవన్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని పిలవలేదన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే లౌకికవాదానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు.సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ లు ఒబేదుల్లా కొత్వాల్, శ్రీకాంత్ గౌడ్, జిల్లా అధ్యక్షులు లింగంనాయక్, నాయకులు రఘునాయక్, శేఖర్ నాయక్, తులసిరాం, హరినాయక్, రవి నాయక్ అసెంబ్లీ, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల అమలులో కాంగ్రెస్‌దే పై'చేయ్యి'

- లౌకిక వాదాన్ని కాపాడుతామంటూ... బరోసా
- వామ పక్షాల మద్దతుతో పెరిగిన ప్రజాబలం
- దళితులు, మైనార్టీలు, గిరిజనులు ,బహుజనులు కాంగ్రెస్ వైపే
- మహబూబ్‌నగర్‌లో చల్లా నాగర్‌కర్నూల్‌లో మల్లు గెలుపు ఖాయం




ఈ దేశాన్ని ఎక్కువ కాలం పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీయే అన్నది మనకు తెలిసిందే. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలోనూ...ఎస్సీ, ఎస్టీ,బీసీలకు చేయూత అందిస్తూ వారి బాగోగుల కోసం పనిచేసింది కాంగ్రెస్ పార్టీనే అని మనకు తెలుసు. దేశవ్యాప్తంగా జరుగుతన్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ,కాంగ్రెస్ పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ లౌకిక వాదంతో ముందుకు వెళ్తుండగా బీజేపీ మాత్రం మతతత్వ విధానాలు రెచ్చగొడుతూ.. దేశంలో అబద్రతను సృష్టిస్తోంది. ఇక ముఖ్యంగా ఉమ్మడి పాలమూరులో రెండు పార్లమెంటు నియోజక వర్గాలున్నాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ పడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి, మల్లు రవికి ఆయా నియోజకవర్గాలలో అపూర్వ మద్దతు లభిస్తోంది. దళితులు, మైనార్టీలు, గిరిజనులు బహుజనులు లౌకిక ప్రజాస్వామిక శక్తులకు మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ముఖ్యంగా ఇక్కడి నుంచి కాంగ్రెస్ బరిలో ఉంటున్న చల్లా వంశీచంద్‌రెడ్డి ఇప్పటికే నియోజకవర్గం చుట్టి ప్రచారం నిర్వహించారు.ఇప్పటి వరకు ఎటువంటి మచ్చ లేని నాయకుడిగా పేరుంది. వివాద రహితుడు, మృదుస్వభావి, అజాత శత్రువు, అన్నిటికి మించి ప్రజాస్వామిక, లౌకిక వాదిగా పేరుంది. ప్రచారానికి ఎక్కడికి వెళ్లినా... ప్రజల నిరాజనాలు అందుతున్నాయి. పాదయాత్రతో మొదలైనా ఆయన ప్రచారం సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలతో ఊపందుకున్నది. ఎంపీగా చల్లా గెలుపుకోసం రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగం ఆకట్టుకున్నది. ముఖ్యంగా రేవంత్‌రెడ్డి వచ్చి చల్లా నామినేషన్ వేశాడంటే చల్లా గెలుపును ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడో మనకు తెలుస్తోంది. ఇప్పుడు ఆయనకు సీపీఐ(ఎం) తన సంపూర్ణ మద్దతు తెలిపింది. శుక్రవారం సీపీఐ(ఎం) కార్యాలయానికి వచ్చి మద్దతు కోరగా సీపీఐ(ఎం) జిల్లా రాష్ట్ర నాయకులు సైతం మద్దతును ప్రకటించారు. ఇప్పటికే సీపీఐ(ఎం) దాని ప్రజా సంఘాలకు దిశా నిర్దేశం చేసింది. ఇక సీపీఐ మైనార్టీలు, బహుజనులు మొత్తం చల్లా వంశీచంద్‌రెడ్డికే సంఘీభావం తెలుపుతున్నారు.

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలోనూ.. కాంగ్రెస్ జోష్ మీద ఉంది. రెండు సార్లు ఎంపీగా పోటీ చేసి గెలిచిన మల్లు రవి మరో రెండు సార్లు ఢిల్లీ అధికార ప్రతినిధిగా కూడా పనిచేశారు.పరిపాలన పట్ల మంచి అవగహన కల్గిన మల్లుకు అన్ని రంగాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది. ఏ వర్గం వారిని కదిలించినా... లౌకిక వాదానికి కాంగ్రెస్ అభ్యర్థులకే తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

ఢిల్లీకి పంపితే గల్లి సమస్యలు నెరవేర్చుతా...



నేను ఎంపీగా గెలిస్తే... ఢిల్లీలో విశ్రాంతి తీసుకోను. గల్లి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తాను. ముఖ్యంగా రైల్వే, బ్యాంకింగ్, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కోసం కృషి చేస్తాను. బీజేపీ వికృత చేష్టల మూలంగా కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మకంగా నిలువాలని కోరుతున్నాను.

చల్లా వంశీచంద్‌రెడ్డి,
సీడబ్ల్యూసీ మెంబరు, మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి

రంగుల జెండాలు కాదు... పార్టీల ఎజెండాలు పరిశీలించండి

- మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



భారతదేశాన్ని విముక్తి కల్పించిన పార్టీ కాంగ్రెస్. ముఖ్యంగా విద్యార్థి యువతను కాపాడుకు నేందుకు తెలంగాణను ఇచ్చిన పార్టీ సైతం కాంగ్రెస్‌దే. ముఖ్యంగా యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజలు రంగుల జెండాలు కాదు... పార్టీల ఎజెండాలు ఒక సారి పరిశీలన చేయాలని మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏ పార్టీలు ఏమి చేశాయో చూడండి. దేశానికి స్వతంత్ర్యం తెచ్చిన పార్టీగా త్యాగాలు చేసిన నాయకులు కాంగ్రెస్‌లో ఎందరో ఉన్నారు. ముఖ్యంగా రాజీవ్‌గాంధి,ఇందిరాగాంధిలు దేశ రక్షణ కోసం తాగ్యాలు చేశారు. వీరంత మన ఆణి ముత్యాలు. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత బ్యాంకుల జాతీయాకరణ చేసిన పార్టీగా కాంగ్రెస్‌కు దక్కింది. సీలింగ్ యాక్టు ద్వారా పేదలకు సాగు భూములు పంచారు. రైల్వేలు, పోస్టల్, బీఎస్ఎన్ఎల్ వంటి ప్రధాన రంగాలకు చేయూత నిచ్చింది. నాగర్జున సాగర్ మొదలు కొని కల్వకుర్తి లిప్టు దాక పూర్తి చేసింది కూడా కాంగ్రెస్ పార్టీనే. ఇంకా పాలమూరు జూరాల బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, సాగర్ వంటి ప్రాజెక్టులు సైతం కాంగ్రెస్ నిర్మించినవే. ముఖ్యంగా దేశ సార్వబౌ మత్వాన్ని కాపాడి లౌకికతత్వాన్ని చాటిచెప్పేలా పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం మనకు తెలుసు.నేడు దేశం క్లిష్ట సమస్యను ఎదురుకుంటుంది. ముఖ్యంగా బీజేపీ మతం పేరుతో చిచ్చు రేపుతున్నారు. కులమతాల మధ్య వివాదం సృష్టిస్తున్నారు.వీరు అధికారంలోకి వచ్చిన తర్వాత నిజస్వరూపం బయట పడుతోంది.దేశంలో రైతు చట్టాలు తెస్తానని బీజేపి చెప్పలేదు. ఆఘమేఘాల మీద ఈ చట్టం తెచ్చి రైతులను కూలీలుగా మార్చే యత్నాన్ని కాంగ్రెస్ తిప్పి కొట్టింది.

అభివృద్ధికి తిరుగు లేదు... సంక్షేమానికి కొదువ లేదు

- పిలిస్తే..పలికే నాయకుడు మన మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- రెండోసారి గెలిపించి లౌకిక వాదాన్ని కాపాడండి
- మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



తెలంగాణ స్వరాష్ట్రం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్దిని ఒకసారి పరిశీలించండి. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత 75 ఏళ్లలో పేదలు, రైతులు, మైనార్టీల కోసం ఎవరు ఏమి చేశారో చర్చించండి. నిజంగా అభివృద్ధి జరిగందంటేనే బీఆర్ఎస్‌కు ఓటేయండి. నన్ను ఎంపీగా మహబూబ్‌నగర్ నుంచి గెలిపించండి అంటూ.. ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ప్రజలను కోరుతున్నారు.దేశ రాజకీయాలతో ముడిపడివున్న ఎంపీలుగా గెలిస్తేనే మన జిల్లాకు రావల్సిన అభివృద్ధి పనులు వస్తాయి. ముఖ్యంగా ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల చొప్పున ఉమ్మడి జిల్లాకు నాలుగు రావల్సి ఉన్నాయి. మనం కేంద్రంతో కొట్లాడి అభివృద్ధి పనులు చేసుకుందాం. ఇక నారాయణపేటకు రైల్వే లైను ఏర్పాటు చేయాల్సింది. గతంలో చాలా సార్లు ఈ విషయంపై కేంద్రంను నిలదశాం. ఈసారి గెలిచిన వెంటనే రైల్వే లైను ఏర్పాటు కోసం నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తాం. పాలమూరు రంగారెడ్డి లిఫ్టుకు జాతీయ హోదా కోసం కృషి చేస్తాను. ముఖ్యంగా నాణ్యమైన విద్యుత్, సాగు తాగునీటి కోసం బీఆర్ఎస్ చేసినంత కృషి ఏపార్టీ చేయలేదు. అందుకే బీఆర్ఎస్‌ను పార్లమెంటు ఎన్నికల్లో ఆదరించాలని కోరుతున్నాను. ఇక గతంలో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ పథకాలే మన గెలుపుకు గీటురాయి అవుతుంది.



బీజేపీని ఓడించండి ఇండియా కూటమిని గెలిపించండి

- ఎల్ఐసి ఐసీయూఈయు రాష్ట్ర కార్యదర్శి జి తిరుపతయ్య

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



బీజేపీని ఓడించి ఇండియా కూటమి గెలిపించాలని ఎల్ఐసిఐసిఈయు రాష్ట్ర కార్యదర్శి జి తిరుపతయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశం పై జిల్లా సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రధాన ఉపన్యాస కులుగా జి తిరుపతయ్య ఎల్ఐసి ఐసి ఈ యు రాష్ట్ర కార్యదర్శి హాజరై ప్రసంగిస్తూ పదేళ్ల మోడీ కాలంలో కార్మిక చట్టాలన్నీ యాజమాన్యాలకు చుట్టాలుగా మారాయని .ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నాడని. కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా మార్చాడనీ,కార్మిక రంగం పోరాడే శక్తినీ హరించాడని తెలిపారు. పోరాడుతున్న రైతులను 750 మంది చావకు కారణం మోడీ అని, ప్రశ్నించే మేధావులను కళాకారులను కవులను ఊపా చట్టం కింద జైలు పాలు చేశాడని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యాన్ని స్వేచ్ఛను రాజ్యాంగాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తున్నాడని, భేటీ బచావో బేటి పడావో నినాదం ఇచ్చిన మోడీ మహిళలను వివస్త్రలను చేసిన వారిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని. దళితులపైన వెనుకబడిన వర్గాల పైన దాడులు దౌర్జన్యాలు నిత్యకృత్యంగా మారాయని, ఉత్తరాది రాష్ట్రాల్లో మైనార్టీల పైన దళిత మహిళల పైన లెక్కలేనని దాడులు దౌర్జన్యాలు బిజెపి పాలనల్లో చోటు చేసుకున్నాయన్నారు. కార్మికుల పోరాటాలను అపహాస్యం పాలు చేశాడని. సమ్మె హక్కు కాల రాశాడని. కార్మికుల వేతనము రోజుకు 178 రూపాయలుగా నిర్ణయించడం దారుణమన్నారు. దేశ సంపదను కొందరికే మోడీ అనుచరులకే కట్టబెడుతున్నాడని తెలిపారు. అందుకే మోడీని బిజెపిని చిత్తుగా ఓడించి .ఇండియా కూటమి కాంగ్రెస్ ను గెలిపించాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ బీజేపీ హయాంలో ఎవరికి రక్షణ లేదన్నారు. ప్రజాస్వామ్యం స్వేచ్ఛ సౌభ్రా తృత్వం హరించి,మోడీ బిజెపి ప్రభుత్వం వికట్టహాసం చేస్తుం దన్నారు. అసమానతలు తీవ్రంగా పెరిగాయని సమానత్వం అనే మాటకు విలువ లేదని.దేశ సంపద కార్పొరేట్లకే పరిమితమైందన్నారు.భారతదేశం ధనిక దేశమైనప్పటికీ ధనమంతా కొందరు చేతుల్లోకే చేరుతుందని. ఒక శాతం ప్రజల దగ్గర 33 శాతం సంపద చేరిందన్నారు.ఇది అసమానతలకు నిలయంగా మారిందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ దేశంలో మోడీ పరిపాలన పేదలకు శాపంగా ,కార్మికులకు కన్నీళ్లకు నిలయంగా, కనీస వేతనాలు అమలు కాకపోవడం. కార్పొరేట్లకు మోడీ నీరాజనం పలుకుతూ, సంపద అంతా వారికి కట్టబెడుతూ, దేశాన్ని దివాలా తీసి 150 లక్షల కోట్ల అప్పులకు తీరలేపాడని. బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ నడుస్తుందన్నారు. గాంధీని చంపిన గాడ్సే వారసులుగా బిజెపి ప్రభుత్వం పరిపాలన చూస్తే అందరికీ విస్మయం కలిగిస్తుందన్నారు. అందుకే బిజెపిని ఓడించాలని ఇండియా కూటమి గెలిపించాలనిఆయన కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. సదస్సుకు జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి అధ్యక్షత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు పేద మధ్యతరగతికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. మోడీ హయాంలో రాజ్యాంగాన్ని విస్మరించి పరిపాలన సాగుతుందని క్రమంగా ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేయ పూను కున్నారని అందుకే బిజెపిని గద్దదింపాలన్నారు. వందన సమర్పణ టి ఎస్ ఆర్ టిసిఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజ నేయులు మాట్లాడుతూ అసమానతలు తీవ్ర ంగా పెరిగాయని కార్మికుల కష్టాలు పట్టించుకునే నాథుడు కరువైయ్యాడని. బిజెపి పాలనంత కార్పొరేట్ల పాలనగా మారిందని తెలిపారు. సదస్సులో సత్యన్నా, చంద్రకాంత్ ,రాజ్ కుమార్, వరదగాలన్న, రాములు, రామ్మోహన్రావు రాజేశ్వర్, ఆంజనేయులు, కేశవులు, అలివేల చంద్రమ్మ పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న బీజేపీ, బీఆర్ఎస్



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో రోజురోజుకు బిఆర్ఎస్ , బీజేపీ పార్టీలు కనుమరుగవుతున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వార్డు నెంబర్ 2, 22,33, 46 వార్డు లో నుంచి భారీగా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు రాణి వారి అనుచరులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ముడా డైరెక్టర్ మిరియాల వేణుగోపాల్ ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి చక్రధర్ గుప్త, ఎదిర ప్రమోద్ కుమార్ వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రముఖులు 22 వ వార్డు కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్ , 32 వ వార్డు నుంచి మాజీ కౌన్సిలర్ సుస్మిత శ్రీనివాస్ వారి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలనుంచి పుట్టిన పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ క అని ఆయన చెప్పారు. ఏ వ్యక్తుల కోసమో, పదవుల కోసమో పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అవేజ్, రాములు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి కరాటే శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



మహబూబ్‌నగర్ : వేసవి కరాటే శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కింగ్ షోటో కాన్ కరాటే డూ ఇండియా వైస్ చైర్మన్ చెన్న వీరయ్య అన్నారు. జిల్లా కేంద్రం లోని హెచ్ బీ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఆధ్వర్యంలో వచ్చేనెల 2న ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా షాసాబ్ గుట్టలోని అల్ నూర్ స్కూల్లో వచ్చే నెల 3వ తేదీన డీఎస్పీ వెంకటేశ్వర్లు వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ ఈ ఏడాది 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాలను జూన్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు శిబిరాలు ఉంటుందని, శిబిరంలో కరాటే, కిక్ బాక్సింగ్, జూడో, బాక్సింగ్, యోగా, సెల్ఫ్ డిఫెన్స్, ఫిజికల్ ఫిట్ నెస్ పై శిక్షణ అంజేస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లుఅందజేస్తామని తెలిపారు. మిగతా వివరాల కోసం 9849301171 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ చైర్మన్ లక్ష్మణ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్, కోశాధికారి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు ఓటెయ్యండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోండి '

బాలానగర్ : కాంగ్రెస్‌కు ఓటెయ్యండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోండి మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలానగర్ మండల పరిధిలోని మోతీగనాపూర్. సూరారం. గంగాధర పల్లి .ఈదమ గడ్డ తండాలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ తో పటు పలువురు కుమ్మల వెంకటేశ్వర రెడ్డి .వెంకట్ నాయక్ .నరసింహ నాయక్ వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు అభిమానులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఘనంగా మహిళా ఆత్మీయ సమ్మేళనం...

బాలానగర్ : రాజాపూర్ మండల కేంద్రంలో మహిళా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అభ్యర్థి వంశిచందర్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే జంగపల్లి హనుమత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ఎన్నికల ప్రచార భాగంలో మహిళలకు తెలిపారు

రాజాపూర్ : మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యం లో మహిళా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు..కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజులు పని కల్పించి రోజుకి 400 /- రూపాయలు కట్టేస్తుందని అన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

తీరిన తాగునీటి ఎద్దడి..



వీపనగండ్ల : మండలంలోని పుల్గర్ చర్ల గ్రామంలో తాగునీటి సమస్య నెలకొన్నదని వైస్ ఎంపీపీ నాగర్ల, వెంకటేశ్వర మ్మ రఘునాథరెడ్డి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్తే వారు స్పందించి గ్రామంలో రెండు బోర్లు వేయించడం జరిగింది. అందులో భాగంగానే ఆది వారం కొత్త చెరువులో వేసిన బోరుకు మోటర్ ఆ మార్చడం జరిగింది. దీంతో తాగునీటి సమస్య పరిష్కారమైంది.తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ రఘునాథ్ రెడ్డికి దండు ఆంజనేయులు, బర్కలి, వెంకటేశ్వర్లు, బిజ్జా, ఆంజనేయులు మదగం, మల్లయ్య, బి జ్జా శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ కోట్ల ఆంజనేయులు, కలమూరి మౌలాలి, కలమూరి బాలస్వామి, పులగూరి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

వడ దెబ్బకు జాగ్రత్తలు పాటించండి : ఎస్ఐ



అమరచింత: ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సురేష్ అన్నారు. ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో అమరచింతలోని పాత బస్టాండ్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఏప్రిల్, మే నెలలలో విపరీతంగా వాతావరణంలో ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతున్నవని, ప్రజలందరూ ఎండ తీవ్రతకు గురికాకుండా అందరూ తమ తమ ఇండ్లలోనే ఉండి పనులు చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటలలో లోపల తమ తమ పనులు ముగించుకొని ఉండాలని సూచించారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్త పడాలని అన్నారు. విద్యార్థులు వేసవి సెలవులలో సరదా కోసం ఈత లకు వెళ్లకుండా ఉండాలని కోరారు.ఉదయమే ప్రజలందరూ బయటకు వచ్చి తమ పనులను ముగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) రాజకీయ విధానం
- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్
- నేడు సీపీఐ(ఎం) పార్లమెంటు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ - వనపర్తి

బడుగు బలహీన వర్గాల బద్ధ శత్రువైన బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. డీ జబ్బార్ వామపక్ష పార్టీలు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో పానగల్ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించటమే వామపక్ష లౌకిక సామాజిక శక్తుల కర్తవ్యమన్నారు. బడుగు, బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా పరిపాలన కొనసాగించిన మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని కోరారు. ఈ నేపథ్యంలోనే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) రాజకీయ విధానం, దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు వివరించాడానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జాన్ వెస్లీ హాజరవుతున్నారని తెలిపారు. సీపీఐ(ఎం) రాజకీయ విధానంపై జరుగుతున్న ముఖ్యమైన విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు సానుభూతిపరులు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎం వేణుగోపాల్, బాల్యనాయక్, భగత్, ఎం. వెంకటయ్య, భీమయ్య, జములయ్య, సూర్యవంశం రాము, ఎన్ ఆంజనేయులు, జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పది ఏండ్ల నిజాలకి..
వందరోజుల అబద్ధాలకు పోటీ.

- కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేడీ..
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే అంతా మోసమే.
- కరువు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలి
- ఘనపూర్ ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి



నవతెలంగాణ - వనపర్తి

పదేళ్ల నిజాలకి 100 రోజులు అబద్దాలకు పార్లమెంట్ ఎన్నికల పోటీ జరుగుతోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఘనపూర్ మండల కేంద్రంలో బీ.ఆర్.ఎస్ అభ్యర్థి ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని వ్యాపారస్తుల,ప్రజలను కలుసుకోని కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలు అడ్డుపెట్టి తెలంగాణ సాధించిన కె.సి.ఆర్ రాష్ట్రాన్ని కన్నబిడ్డవలె సాధీనారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చి రైతులను,మహిళలను,నిరుద్యోగులను,పారిశ్రామిక వర్గాలకు హరిగోస పెడుతుంటే సహించలేక 70 ఏండ్ల వయసులో ఎర్రటి ఎండలో కేసీఆర్ పోరుబాట పట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని అందుకే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హామీలు రైతు బంధు, రైతుబీమా, ఋణమాఫీ , ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు రూ. 500 బోనస్, మహిళలకు రూ. 2500లు, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు, ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ భృతి, నైపుణ్య శిక్షణ శిబిరాలు వంటి హామీలు నెరవేర్చలేదని , మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. ప్రశ్నించే ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నూతన మెకానిక్ షాప్ ప్రారంభం.

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామానికి చెందిన హరీష్ నూతన బైక్ మెకానిక్ షాప్ క్రేజీ బాయ్స్ షాప్‌ను ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికార ప్రతినిధి ,రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ వాహనాలకు ఇబ్బంది కలిగిన ప్పుడు రిపేరు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన సంఘం కాంగ్రెస్ నాయకులు తులసిరాజు, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, పార్లమెంటు ఇన్‌చార్జీ షాబుద్దీన్, మూలమల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆత్మకూరు మైనార్టీ యువజన నాయకులు రఫిక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వేడి పెంచుతున్న ఎన్నికల ప్రచారం

- పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సన్నద్ధం
- ఉమ్మడి జిల్లాలో 4004 పోలింగ్ కేంద్రాలు



దేశ రాజకీయాల్లో కీలక మలుపుతిప్పనున్న పార్లమెంట్ ఎన్నికలు దేశంలో, రాష్ట్రంలో ఆయా పార్టీల అధినాయకులు, అభ్యర్థుల ప్రరాచాలతో కాక పుట్టిస్తున్నాయి. ఓవైపు ఎర్రటి ఎండలు నడుమ ప్రజలే దేవుళ్లంటూ ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచారాలతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పరిస్థితులు మరింత వేడి పెరిగింది.

నవ తెలంగాణ - వనపర్తి

మే నెల 13వ తేదీన తెలంగాణలో నిర్వహించనున్న ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. వరుసగా రెండుమార్లు అధికారంలో ఉంటూ ఏకచత్రాధిపత్యంగా వ్యవహరించిన బిజెపి ప్రభుత్వానికి నేడు గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. అభివృద్ధి మంత్రం పేరుతో అధికార పార్టీ నేతలు ఓట్లు రాబట్టే ప్రయత్నం చేస్తుంటే.. దేశ భవిష్యత్తు, భావితరాల భవితవ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమంటూ మరో కూటమి నాయకులు ప్రజల్లోకి ఓట్ల కోసం వెళుతున్నారు. ఇలా ఎవరి ఎజెండాను వారు ముందుకు తీసుకెళ్ల డంలో నిమగ్నమయ్యారు. కానీ ఎవరిని గెలిపించాలి.. ఎవరు మంచి నాయ కుడు.. ఏ పార్టీ అధికారంలోకి రానుంది.. ఏ పార్టీకి ఓటు వేస్తే తమ భవిష్యత్ బాగుపడుతుందనే ఆలోచనలో నిరుద్యోగ యువత, ఉపాధి కోల్పోతున్న కార్మిక రంగం, పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజానీకం చర్చించుకోవడం కనిపిస్తోంది.

నువ్వా... నేనా.. అన్నట్లు ప్రచారం

తెలంగాణ రాష్ట్రంలో నువ్వా... నేనా అన్నట్లు బీజేపీ, కాంగ్రెస్ కూటమి ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నాయి. పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణకు ఏ రంగంలోనూ అభివృద్ధికి దోహదపడలేదని బిజెపిని కాంగ్రెస్ ఇరకాటంలో పడేసింది. ఒక రైల్వే ప్రాజెక్టు గానీ, తాగు, సాగునీటి ప్రాజెక్టుకు గానీ, మరే ఇతర జాతీయ స్థాయిలో ఉపయోగపడే ప్రాజెక్టునూ తీసుకురాలేదని, ఉన్న వాటికీ జాతీయ హోదా ఇవ్వలేదని కాంగ్రెస్ దుయ్యబడుతోంది. తాము మరోమారు అధికారంలోకి రావాలన్న ఆలోచనతో తెలంగాణలో ఎలాగైనా పాగా వేయాలని బిజెపి అధినాయకత్వం విశ్వ ప్రయత్నం చేస్తోంది. దీంతో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ అభివృద్ధి మంత్రాంగంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. మరోవైపు పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉంటూ ఇటీవల అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీది మరో ఎత్తుగడ కనిపిస్తోంది. ఢిల్లీ పీఠం ఎవరి వశమైనా రాజకీయంగా ప్రాంతీయ పార్టీ ప్రాతినిధ్యం ఉంటే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటామంటూ ఓటర్లను నమ్మించేందుకు చేయని ప్రయత్నం లేదు. అందులో భాగంగానే గతంలో చేపట్టిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజల ముందుం చుతోంది. ఇలా మూడు పార్టీల ప్రచారంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఓటరు మహాశయులు ఎవరిని గద్దెనెక్కిస్తారనేది అంతుపట్టని ప్రశ్నగా ఆయా పార్టీలకు మిగులుతుండటం గమనార్హం.

ఉమ్మడి జిల్లాలో పోలింగ్ కేంద్రాల పరిస్థితి ఇలా..

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 4,004 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలను రెండు పార్లమెంట్ నియోజకవర్గాలున్నాయి. అందులో మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాలకు బీజేపీ, కాంగ్రెస్ కూటమి, బీఆర్ఎస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలు ఉన్నారు. ఈ నియోజక వర్గాలకు నిర్వహి ంచే ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 275 పోలింగ్ కేంద్రాలు, జడ్చర్ల నియోజక వర్గంలో 274, దేవరకద్ర నియోజక వర్గంలో 289, నారాయణపేట నియోజక వర్గంలో 270, మక్తల్ నియోజక వర్గంలో 284, కొడంగల్ నియోజక వర్గంలో 282, షాద్ నగర్ నియోజక వర్గంలో 263, నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజక వర్గంలో 264 పోలింగ్ కేంద్రాలు, అచ్చంపేట అసెంబ్లీ నియోజక వర్గంలో 339, కల్వకుర్తి నియోజక వర్గంలో 271 గద్వాల నియోజక వర్గంలో 303, అల్లంపూర్ నియోజక వర్గంలో 291, కొల్లాపూర్ నియోజక వర్గంలో 292, వనపర్తి నియోజక వర్గంలో 307 పోలింగ్ కేంద్రాల చొప్పున మొత్తం 4,004 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.



19,20 వార్డుల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

- ఆగారం గ్రామాన్ని ఆదర్శంగా మార్చుకుందాం
- ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్‌లో చేరిక
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని 19, 20 వార్డుల్లో వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి మార్నింగ్ వాక్ లో ఆయా వార్డులోని ఇంటింటికీ తిరిగి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి మే 13న హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా స్థానికులకు, ఓటర్లకు కాంగ్రెస్కు ఇతర పార్టీలకు ఉండే లక్షణాలను క్లుప్తంగా వివరిస్తూ ముందుకు సాగారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. మేనిఫెస్టోలోని 5 గ్యారంటీలు ఇచ్చిందని తెలిపారు. ఆరోగ్య బీమా రూ.10 లక్షల రూపాయలు, మహిళలకు మహాలక్ష్మి సంక్షేమ ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 కె మహిళలకు వంట గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. గృహాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ సంక్షేమ పథకం కింద రూ.5 లక్షలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తుందన్నారు. భారత భవిష్యత్ మారాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని ఆకాంక్షించారు.



వనపర్తి : వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామంలో చేపట్టిన చేరికలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆగారం గ్రామానికి చెందిన 80 మంది గ్రామ నాయకులు రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో గ్రామం ఎటువంటి అభివృద్ధి సాధించలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆగారం గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. 15 రోజుల్లో రానున్న ఎంపీ ఎన్నికల్లో ఆగారం గ్రామం నుంచి భారీ మెజారిటీ రావాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయిచరణ్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ సర్పంచ్ తెలుగు బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ నరేష్, మానాజీపేట్ మాజీ సర్పంచ్ సతీష్, గ్రామ నాయకులు రవికుమార్ శ్యామసుందర్రావు, ఖాజామైనోద్దీన్, సాయిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

శిథిలవస్థలో.. గ్రంథాలయం..!

- పెచ్చులు ఊడుతున్న వైనం
- పారకుల అనాశక్తి , కొత్త భవనానికి ప్రతిపాదనలు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో దాదాపు 40 సంవత్సరాల నుంచి గ్రంథాలయం కొనసాగుతుంది . పూర్వం మొదట కొత్తకోట రోడ్డు లోని పెద్ద మసీదు దగ్గర ఒక గదిలో కొనసాగేది. అలా కొన్ని సంవత్సరాలు నిర్వహణ తర్వాత నూతన సొంత భవనం నిర్మించడంతో 18 డిసెంబర్ 1999లో అప్పటి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు కొత్తకోట దయాకర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించి ,ప్రారంభించారు. అప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 25 సంవత్సరాల నుంచి ఇట్టి భవనంలోనే కొనసాగుతున్నది. ప్రతిరోజు దాదాపు ఉదయం, సాయంత్రం వేళల్లో 200 ల మంది పాఠకులు వచ్చేవారు. కరోన రావడంతో, రాను రాను ఫోన్లలో సమాచారాన్ని ప్రజలు మొగ్గు చూపడంతో అప్పటినుంచి పాఠకుల సంఖ్య తగ్గుతూ వస్తున్నది. ఇందులో సాధారణ రుసుంతో సభ్యత్వం స్వీకరించి పాఠకులకు ఒక నెల రోజులపాటు పుస్తకాలు చదవడానికి అందించే వారు. ప్రతిరోజు వివిధ దినపత్రికలు ఈనాడు, సాక్షి , ఆంధ్రప్రభ , ఆంధ్రజ్యోతి , నవ తెలంగాణ , నమస్తే తెలంగాణ , మన తెలంగాణ తోపాటు వివిధ దినపత్రికలు వస్తాయి. అదేవిధంగా మాస పత్రికలు ఆయుర్వేదం, అన్నదాత ,చతుర్వేది ,చందమామ, వార పత్రికలు :ఇండియా టుడే, స్వాతి వీక్లీ, మరియు వివిధ శాస్త్ర సాంకేతిక ,జనరల్ నాలెడ్జి సంబంధించిన పుస్తకాలు లభిస్తాయి. ప్రస్తుత గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పెచ్చులుడుతున్నది. నూతన భవనం ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా పాఠకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రంథాలయంలో విద్యుత్, తాగునీరు ,కుర్చీలు, సదుపాయం కల్పించాలని పాఠకులు కోరుతున్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి..
- బీ. కృష్ణ దాస్ ,ఎంపి, బీఈడీ, ఆత్మకూరు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వివిధ పోటీ పరీక్షలకు ప్రకటనలు విడుదల చేసింది.వాటికి సంబంధించిన పుస్తకాలు,ప్రధానంగా గ్రూపులు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి.

పోలీసులు వాహనాల విస్తృత తనిఖీలు

వనపర్తి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాలు పరిస్థితిలు నిర్వహించగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 80,000/-, కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 70,000/-, పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో 51,500/- రూపాయలు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేశారని ఎస్పీ కార్యాలయ పి ఆర్ ఓ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లాలలో మొత్తం 2,01,500 రూపాయలు, 10 లీటర్ల సారా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు.లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛ,నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు..



పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం

- ఇన్‌చార్జీలు జగదీష్, ఆవుల రాఘవేంద్ర

మదనాపురం : మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించుకుందామని గ్రామ ఇన్‌చార్జీలు జగదీష్,ఆవుల రాఘవేంద్ర తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు.. ఆదివారం మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలోఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అందరూ సమిష్టిగా ఉంటూ గడప గడపకు తిరుగు తూ ప్రచారం చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రజలకు జరిగే సంక్షేమ అభివృద్ధిపై, చేపట్టబోయే పథకాల అమలుపై వివరించి ఓటును అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణవర్ధన్ రెడ్డి, నాయ కులు తిరుపతి రెడ్డి, సాయిబాబ, జూరాల రాములు, వార్డ్ సభ్యులు తోకల రవి, దేవేందర్, రవి, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు..

మదనాపురం మండలంలోని కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల నాయకులు అక్కల మహదేవన్ గౌడ్ తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మాజీ సర్పంచ్ అనిమోని వెంకటన్న ముఖ్య నాయకులు పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో కురుమూర్తి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు నెల్విడి విజయ్,మహేందర్,మనోహర్ పాల్గొన్నారు.



ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం..

మదనాపురం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గడప గడపకు తిరుగుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి ఓటేయాలని అభ్యర్థించారు. దుప్పల్లిలో చింతకుంట శేఖర్, మదనాపురంలో వెంకట్ నారాయణ, నెల్విడిలో విజయ్ అధ్వర్యంలో ఉత్సాహభరితంగా కాంగ్రెస్ పథకాల తీరుపై చేపట్టబోయే అభివృద్ధిపై వివరి ంచారు. కార్యక్రమంలో నాయకులు,పాల్గొన్నారు.



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ ఆధ్వర్యంలో జూరాల గ్రామంలో దేవాలయంలో పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మధు ,చిన్న నరసింహ, సత్యన్నా రవీందర్, మాబన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో ఆదివారం సాయంత్రం బీరప్ప గుడి నాలుగో వార్డు నందు కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థి జిల్లా వంశీధర్ రెడ్డి గెలుపు కోసం బీరప్ప గుడి నందు పూజలు నిర్వహించి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రారంభించింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గీత కార్మిక సంఘం చైర్మన్ కే నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డులోని గడపగడపకు తిరిగి ప్రజలకు చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తులసి రాజు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నాయకులు గాలి పంపు శీను, పీర్లదిన్నె శ్రీనివాసులు, హజ్మత్, హమాలి అంజి, బుచ్చన్న, చికెన్ వెంకటన్న, మ్యాదరి శ్రీనివాసులు, ఎస్టిడి శ్రీనివాసులు, వెంకట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

నేడు సీపీఐ(ఎం) సమావేశాన్ని జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు



నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న జిల్లాల సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉదయం 10గంటలకు జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జాన్‌వెస్లీ ముఖ్యఅతిథిలుగా పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో మన నాగర్‌కర్నూలు జిల్లా నుండి పార్టీ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు. కాబట్టి మీరు వెంటనే అందరికీ సమాచారం ఇచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయగలరని చింతల నాగరాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎజెండాగా సంతాప తీర్మానం, పార్లమెంట్ ఎన్నికలు మన కర్తవ్యం అంశాలపై సమావేశం కొనసాగనున్నట్లు తెలిపారు.

50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో తన్నీరు మురళి రోజువారిగా బెల్టులు, టోపీలు, బ్యాగులు, వంటి పూసల అలంకరణ వస్తువులు అమ్ముకొని జీవనం సాగించేవారు ఈనెల 22న తన్నీరు మురళి షాప్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా ధ్వంసమయ్యింది. రూ.4లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న మురళి కుటుంబానికి ఆదివారం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితునికి 50 కేజీల సన్న బియ్యం, నెలకు సరిపడే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు కాగితాల మధు, వగ్గం ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ ఏం జరిగినా స్పందించి వారికి మా ఫౌండేషన్ నుండి తమ వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామన్నారు. భవిష్యత్తులో బాధితుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకొని బాధితునికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా పూసల సంఘం మాజీ అధ్యక్షులు పాదిల రామయ్య, గుడ్ల శ్రీనివాస్, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆచారాలు పూర్వీకుల ఆరాధ్య దైవాలు : ఎమ్మెల్యే




నవతెలంగాణ-తెలకపల్లి

కుల ఆచార సంప్రదాయ పండుగలు పూర్వీకుల ఆరాధ్య దైవాలు, ఆధ్యాత్మిక సాంప్రదాయ చిహ్నాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామంలో కురుమల ఆరాధ్యదైవం బీరప్ప పండుగలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, గట్టునెల్లికుదురు ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గౌరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సూర్య బాల గౌడ్, రాముడు, అరుణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కురుమల మత పెద్దలు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో దొంగతనం

- తులం బంగారం, 15తులాల వెండి అపహరణ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడలో ఆదివారం రాత్రి ఓ ఇంటిలో దొంగలు పడిన విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, ఇంటి యజమానురాలు(నాగమ్మ) ఒంటరి మహిళ కావడంతో పక్కింటిలో నిద్రించి, వేకువ జామున 4గంటల తర్వాత తన ఇంటికి వచ్చి చూడాగా తలుపులకు వేసిన తాళం లేదు. ఏమైవుంటుందని లోపలికి వెళ్లి చూడగా, ఇంట్లోని బీరువా తాళం విరగొట్టి, లోపలి అరలో ఉన్న తులం బంగారం, 15 తులాల వెండిని గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు తెలుసుకుందన్నారు. దొంగతనం జరిగిందని తెలిసిన బాధితురాలు లబోదిబోమంటూ ఏడుస్తూ కన్నీటి పర్యంతమైందన్నారు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వాళ్ళు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, దొంగతనం జరిగిన సంఘటనను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పలు వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో ఆదివారం మద్దని సురేందర్ ఆహ్వానం మేరకు గృహప్రవేశానికి, అలాగే పలు వివాహ వేడుకల్లో పెద్దకొత్తపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సూర్య ప్రతాప్ గౌడ్ హాజరయ్యారు. ఆయన వెంట వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, వి.బాలింగాచారి, మాజీ డిప్యూటీ ఉప సర్పంచులు పర్వతాలు, బీరం భాస్కర్, మాజీ వార్డ్ నెంబర్ బి.రాములు, మద్దని స్వామి, మద్దని సాయిరాం, మద్దని వీరాస్వామి, మద్దని రాముడు, మద్దని కేశవులు, మొద్దని కిష్టయ్య, మద్దని చిన్న సుబ్బయ్య, గేరి రాములు, జంగం పెద్దరాజు, జి.నాగేంద్రమ్, కరోబర్ భాస్కర చారి, బి.రామ్, కొల్ల మాషన్న, ఇరగదిన్ల మల్లేష్, సంపంగి శేఖర్, ఓర్సు లింగుస్వామి, ఓర్సు రాజు, సంపంగి శివ, సంపగి మల్లేష్, సంపంగి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి విగ్రహ, ప్రతిష్ట



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని తన స్వగ్రామమైన ముష్టిపల్లిలో ఆదివారం జరుగుతున్న శ్రీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ పూజలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వరరావు శ్రీ చెన్నకేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావును శాలువాతో సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, శ్రీ చెన్నకేశవ ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


వివాహ వేడుకలకు హాజరైన జడ్పీటీసీ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని తన స్వగ్రామమైన మారేడు దీన్నే గ్రామానికి చెందిన కేతావత్ రాజు నాయక్ శంకరమ్మల ఆహ్వానం మేరకు వారి ప్రథమ కుమాడు కేతావత్ మైబు నాయక్, భూమికల వివాహానికి హాజరై నూతన వధూవరులను జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ దంపతులు ఆశీర్వదించారు. అదేవిధంగా ముక్కుడిగుండంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆదివారం జడ్పీటీసీ దంపతులు ఆశీర్వదించారు. వీరి వెంట చంద్రబండ తండా మాజీ సర్పంచ్ రామ్‌లాల్ నాయక్, అడవి శాఖ చైర్మన్ అంగోతు రాజు నాయక్, చేటామోని రాముడు, బీమా నాయక్ ఉన్నారు.



ఎలక్షన్ కోడ్ ఉన్నా..
యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ

- గల్లీకో బెల్ట్..!
- గ్రామాల్లో మత్తెక్కిస్తున్న షాపులు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే.. కానీ, మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి మండలం నుండి వివిధ గ్రామాలకు బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యథేచ్ఛగా మద్యం సరఫరా చేస్తూ ప్రతి కాలనీలో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయి కారంగా బెల్ట్ షాపు యాజమాన్యానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని..? మండలంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో ప్రతి కిరాణా షాపు, కూల్ డ్రింక్ షాపులు ఒక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్‌లో దొరకాల్సిన మద్యాన్ని రూ.20 నుండి రూ.50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నా ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండి పోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు.

కానీ అంద రికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. బెల్ట్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు, పోలీసులు బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల కోడ్ పుణ్యమా అని బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డుల లోని కిరాణా షాపుల్లో శీతల పానీ యాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందని పేర్కొంటున్నారు. దీంతో యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దిగుతున్నారని.. బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. ఇలా మండలంలో బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నా అని అంటున్నారు.

మరో వైపు ఇళ్ల మధ్యలోనే బెల్ట్ దందా కొనసాగడంతో మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోక పోవడంతో అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయనేది ప్రధానంగా వినిపిస్తున్నమాట. దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్థం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతున్నారు.

మంతటిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ పరిధిలోని మంతటి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను డీఎస్పీ శ్రీనివాస్, 90మంది పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో సరైన పత్రాలు లేని టు వీలర్ వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులను సోదా చేసి, వివరాలను అడిగి తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ ముందుగా గ్రామంలోని ముఖ్య దారుల్లో మూడు చెక్‌పోస్టులు పెట్టి, సరైన పత్రాలు లేని 38 టూ వీలర్స్‌ను, 5 ఆటోలను, 8.5 లీటర్ల లిక్కర్, కొంత ఇతరత్రా ఇంటి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని అడిషనల్ ఎస్పీ తెలిపారు.





స్వాధీనం చేసుకున్న వెహికిల్స్ ఇంటి సామాగ్రి యొక్క సరైన పత్రాలు తీసుకుని వచ్చి వాళ్ళ వెహికల్ మరి వస్తువులను తీసుకెళ్లాల్సిందిగా అడిషనల్ ఎస్పీ మంతటి గ్రామ ప్రజలకు చెప్పారు. అలాగే పార్లమెంటు ఎన్నికలలో భాగంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ ముగ్గురు సీఐలు, 10మంది ఎస్ఐలు, 75మంది పోలీస్ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు దాదాపు 200 మంది పాల్గొన్నట్లు తెలిపారు.

కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసిన మతోన్మాద బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అబ్దుల్లా ఖాన్

నవతెలంగాణ- కందనూలు

దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ అందులో ప్రధానంగా కార్మిక వర్గాన్ని మొత్తం విచ్ఛిన్నం చేస్తున్న మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అబ్దుల్లా ఖాన్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికలు కార్మిక వర్గం కర్తవ్యం విశిష్టత గురించి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న 17వ లోక్‌సభ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ పార్టీ రామ జన్మభూమి తోమతం, కులం, ప్రాంతాల పేరుతో మనుషుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో 400 పార్లమెంటు స్థానాలు వస్తే మొత్తం రాజ్యాంగాన్ని మార్చాలని కుటిల ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే అనేక సందర్భాలలో అనేక ప్రాంతాలలో బీజేపీ నాయకులు మాట్లాడుతున్న తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. 10ఏండ్లు అధికారంలో ఉండి కూడా దేశంలో ప్రజలకు కావలసిన నిత్యవసరవస్తుల ధరలు ఏమాత్రం తగ్గించకపోగా మరింత పెంచి ప్రజల ఆర్థిక స్తోమతను దిగదార్చిందన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఇచ్చిన వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను కేంద్ర ప్రభుత్వం మొండిబకాయలు పేరుతో రద్దు చేసిందన్నారు. కార్మికులకు మాత్రం కనీసం సంఘం పెట్టుకోవడానికి అవకాశం లేకుండా కార్మిక చట్టాలను సవరించిందని దీని మూలంగా 44 కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల యొక్క కనీస వేతనాన్ని 178 రూపాయలుగా నిర్ణయించడం బీజేపీ నియంతత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కార్మిక వర్గం మరిన్ని పోరాటాలను ఉధృతం చేయాలని, అందులో భాగంగా మే 13న జరిగే ఎన్నికలలో దేశంలో ప్రజాస్వామ్య లౌకిక తత్వ ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వర్థం పర్వతాలు, సహాయ కార్యదర్శి ఈశ్వర్, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, టౌన్ అమాలి యూనియన్ అధ్యక్షులు వెంకటస్వామి, ధర్మయ్య, శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, రామకృష్ణ, చంద్రకళ, అలివేల, కృష్ణమ్మ, వెంకటమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్

- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ- కందనూలు

రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాల వర్షం కురిపించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని ఎస్‌వి.డిగ్రీ కాలేజీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్ప్రింట్, మిడిల్, లాంగ్ డిస్టెన్స్ పోటీలలో మొత్తం జిల్లా నుండి 25 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో 14మంది క్రీడాకారులు పతకాలు సాధించినట్లు తెలిపారు. ముందుగా అథ్లెటిక్స్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ సారంగాపాణి చేతులమీదుగా క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు.

పతకాలు సాధించిన వారి వివరాలు..

ఎం.మనీషా, అండర్-20 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణపతకం, జి.కల్పన 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, భాను ప్రసాద్ అండర్-16 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, ఏ.గణేష్ అండర్-18 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, ఏ.నక్షత్ర అండర్-16 విభాగంలో స్వర్ణ పతకం, జే.గంగోత్రి, అండర్-14 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, ఎం.పూజ అండర్-20 విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, ఎం.టాబు అండర్-20 విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, భీనమోని మధుప్రియ అండర్-16 విభాగంలో 2000 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, కే.స్వప్న అండర్-18 విభాగంలో 2000 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, ఆర్.కీర్తన అండర్-18 విభాగంలో 2000 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, డి.సంతోష్ కుమార్ అండర్-16 విభాగంలో 2000 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, ఎస్.అనుష ఉమెన్ విభాగంలో 3000 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, పి.ఉషారాణి అండర్-20 విభాగంలో 3000 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, మొత్తం 14 పతకాలు 46 పాయింట్స్‌తో నాగర్‌కర్నూల్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్ సాధించింది. ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించిన క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్‌కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.



మే డేను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.కురుమయ్య

పెంట్లవెల్లి : మే 1న నిర్వహించే మేడేను జయప్రదం చేయాలని పెంట్లవెల్లి మండల సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.కురుమయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. 1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8గంటల పని దినం కావాలని కార్మిక వర్గం పోరాటాలను నిర్వహిస్తే చాలామంది కార్మికులను కాల్చి చంపారు. వారి రక్తంతో తడిసిన ఎర్రగుడ్డలను ప్రపంచవ్యాప్తంగా మే 1న మేడే పండుగ నిర్వహించుకుంటామని ఆయన అన్నారు.

ఆర్థిక సాయం అందజేత



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన చింతకుంట బాలపీరు అనే తోటి స్నేహితుడు పక్షవాతంతో కాలు, చేతులు, నోరు పడిపోయాయి. విషయం తెలుసుకున్న 1985 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం గ్రామానికి వెళ్లి అతని కుటుంబానికి నెలకు రూ.2వేలు చొప్పున పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ప్రతినెల అందజేసామని బాలపీరుకు, కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఆదివారం రూ.2వేలు అందజేశారు. ఈ రూ.2వేలు ఒక సంవత్సరం వరకు అందజేస్తామని తోటి మిత్రులు చెప్పడంతో బాలపీరు, కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన యూపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్

- ప్రథమ స్థానంలో ఎన్‌వైసీ, ద్వితీయ స్థానంలో వీఎస్ఆర్ జట్లు



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలో గత 4రోజులుగా హోరాహోరీగా కొనసాగుతున్న యూపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. యూపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ ముగింపులో ప్రథమ స్థానంలో ఎన్‌వైసీ ఫైటర్స్ టీమ్, ద్వితీయ స్థానంలో వీఎస్ఆర్ టైగర్స్ టీమ్‌లు నిలిచాయి. యూపీఎల్ టికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ ప్లేయర్‌గా హరీష్ నిలిచారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అఖిలేష్ సొంతం చేసుకున్నారు. ప్రథమ బహుమతి రూ.20వేల నగదును, షీల్డ్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల యాదయ్య, మేకల శివకుమార్‌లు విజేతలకు అందజేశారు. ద్వితీయ బహుమతి రూ.10వేల నగదును, షీల్డ్‌ను సందీప్‌కుమార్(మున్నా) విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పాన్సర్లు, నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నిర్వహించే క్రీడల వల్ల యువత చెడు అలవాట్లకు దూరమవుతారని క్రీడలు యువతలో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఊరుకొండలో శాశ్వతంగా ఉండేలా క్రీడా మైదానం ఏర్పాటు చేసీ, క్రీడా సామాగ్రి, వ్యాయామ సామాగ్రి ఏర్పాటు చేసే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేకల యాదయ్య, వంగ సంతోష్ రెడ్డి, నంబి ప్రవీణ్ కుమార్, అభిషేక్, మేకల శ్రీనివాసులు, వెంకటేష్, సందీప్‌కుమార్, రఫిక్, సంతోష్, ఆరిఫ్, శివకుమార్, శంకర్, హరికృష్ణ, పగడాల ఆంజనేయులు, గ్రామ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

అవును చంపిన పెద్దపులి

- భయాందోళనలో చుట్టు పక్కల గ్రామస్తులు



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని మారెడమాన్ దీన్నే గ్రామానికి చెందిన సోప్పరి బాలయ్య ఆవు చంద్రబండ తండా వాగులో పెద్దపులి బారిన పడి చనిపోయిన సంఘటన పెద్దకొత్తపల్లి మండలం చంద్రబండ తండాలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మారెడ్‌మాన్ దీన్నే గ్రామానికి చెందిన సొప్పరి బాలయ్య తన దగ్గర 200 ఆవులు ఉన్నాయని, వాటిని చంద్రబండ తండా వాగు దగ్గర మేపుతుండే వాడినని ఆదివారం లింగాల మండలం రాయవరం అడివిలోకి ఆవుల మందను తీసుకుని వెళ్లానని. ఆవుల మందలోని ఒక ఆవు తన లేగ దూడ రానందున మంద నుంచి తప్పించుకొని వచ్చి చంద్రబండ తండా వాగు దగ్గరికి రాగా పులి దాడి చేసి చంపితినిందని ఆయన తెలిపారు. ఆవు, దూడ కోసం వెతుకుతుండగా తనకు పెద్దపులి జాడలు కనిపించాయని తన పాత నివాసానికి వెళ్లగా ఆవు పులి బారి న పడినట్లు కనిపించిందని బాధితుడు తెలిపారు. ఆవు విలువ రూ.6,300 ఉంటుందని తెలిపారు. ఈ సంఘటనతో చంద్రబండ తండా, మారేడు మాన్ దీన్నే, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

పుల్జాలలో మాజీ ఎమ్మెల్యే మర్రెన్న

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఆదివారం నాగర్‌కర్నూల్ మండలంలోని పుల్జాలలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని శివాంజనేయ గుడిలో ప్రత్యేక పూజలు చేసి, గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రజలు కాంగ్రెస్ వచ్చాక బోర్లు, బావుల్లో తాగడానికి నీళ్లు లేవని, పంటలు ఎండిపోతున్నాయని, కరెంటు సరిగా ఉండడం లేదని మాజీ ఎమ్మెల్యేతో వాపోయినట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ రైతులను నమ్మించి మోసం చేసి గదినెక్కిన రేవంత్ రెడ్డికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన భారాస అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు రూ.2500, అవ్వ తాతలకు రూ.4వేలు పింఛన్, రైతులకు ఎకరాకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇస్తామని, అలాగే 2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఒక్క హామీని కూడా నెరవేర్చలేక మోసం చేశారని దెప్పి పొడిచారు. రూ.500 బోనస్‌తో రూ.2500 కొంటామన్న రేవంత్ ఇప్పుడు రైతులు రూ.1800 అమ్ముకుంటుంటే ఏం చేస్తుండని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ లీడర్లు గ్రామాల్లోకి వస్తే మహిళలు చీపుర్లు చాటలతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఆడపిల్లల పెళ్ళికి తులం బంగారు ఇస్తామని చెప్పి, రెండు లక్షల లగ్గాలు జరిగితే రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడని దెప్పి పొడిచారు. నాలుగు నెలలైనా హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్‌కు మళ్ళీ ఓటు వేసి మోసపోవద్దని గ్రామస్తులకు సూచించారు. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క మేలైన చేసింద్రా అనీ, నిత్యవసర ధరలు, కంది పప్పు, స్టీలు, సిమెంటు, కంకర, ఇసుక రేట్లు పెంచి గరీబోళ్ల నడ్డి విరిచిన మోడీ ప్రభుత్వానికి ఓట్లు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. అహంకారంతో కళ్ళు నెత్తికెక్కిన కాంగ్రెస్ నేతలను, నేలకు దిగి రావాలంటే ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ప్రచారంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

నేడు విస్తృతస్థాయి సమావేశం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి

జోగులాంబ గద్వాల : వనపర్తిలో సోమవారం జరిగే నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. బీజేపీ ఓటమి లక్ష్యంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, దేశంలో పేట్రేగిపోతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, తమ పార్టీ వైఖరిని తెలియజేయడానికి నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సోమవారం వనపర్తిలోని దాచేపల్లి లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో మూడు నియోజకవర్గాలకు సంబంధించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. "పార్లమెంట్ ఎన్నికలు సీపీఐ(ఎం)" అనే అంశంపై విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య జాన్ వెస్లీ, మూడు జిల్లాలకు సంబంధించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కవాతు

- ఎస్ఐ శ్రీనివాసులు

ఊట్కూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతి భద్రతల పరిరక్షణపై భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహిం చడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పులిమామిడి, బిజ్వార్ గ్రామాలలో ఆదివారం సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీని వాసులు మాట్లా డుతూ లోక్‌సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామా లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై అన్నారు ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, సర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేయడం జరుగుతుందని జిల్లాలో పై స్థాయి అధికారుల ఫోటోలను వాట్సప్ డీపీలుగా మార్చుకొని కిందిస్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్సప్ మెసేజ్ లు చేయడం జరుగుతుందని, అలాంటి వాటిని ఎవరూ నమ్మరాదని పై స్థాయి అధికారులు ఎవరూ డబ్బులు అడగరని తెలిపారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు వ్యక్తిగత వివరాలు యాప్ వారు అనుమతి లేకుండా తీసుకుంటారు. తర్వాత తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పాలని, 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్ల గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైన ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాం,ఫోటోలు పంపిస్తాం , యూట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసీ అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్ల పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

మేడేను జయప్రదం చేయండి : ఐఎఫ్‌టీయూ

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మే1న జరిగే మేడే కార్యక్రమాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి బీ.నరసింహ కార్మికులకు పిలుపు నిచ్చారు. ఆదివారం నారాయణపేట కొత్త బస్టాండ్ ఆటో స్టాండ్ దగ్గర ఆటో కార్మికులతో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో 1886లో అధిక పని గంటలు తగ్గింపుకై సరిపడే వేతనాల వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 8 గంటల పని కోసం 17 సంవత్సరాల కింద పోరాటం ప్రారంభమైందని, కార్మికుల డిమాండ్ల సాధనకు సమ్మె సైరన్ మోగించారని అన్నారు. కార్మిక వర్గ పోరాటాన్ని అణిచివేయడానికి కాల్పులు జరిపి ఐదుగురు కార్మికులను పొట్టన పెట్టుకున్న రోజు మేడే. అమెరికా నగరంలో చికాగో కార్మిక వర్గం రక్తం చిందించి 8 గంటల పని హక్కులను ప్రపంచమంతా అమల్లోకి తెచ్చింది. కార్మికుల రక్తంతో ముద్దాడిన ఈ ఎర్రని జెండాయే మే ఫస్ట్ న కార్మిక వర్గం జెండా ఆవిష్కరణలు నిర్వహిస్తుంది. ఈ మేడే ప్రతి గ్రామంలో నిర్వహించాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. రష్యాలో 1917 కార్మిక రాజ్యం ఆవిర్భా వించిన తర్వాత పెట్టుబడుదారి వర్గం కల్పించ వలసిన స్థితికి నెట్టబడినాయి. నేడు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాల ఫలితంగా తక్కువ గంటలు పనిచేసి ప్రపం చాన్ని అభివృద్ధి చేయగల శక్తి ఏర్పడింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టంలో 29 చట్టాలను నాలుగు లేబర్ కోర్సుగా మార్చి వేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది గంటల పని దినా న్ని 12 గంటలు పని చేయించే నిబంధన తీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకో వడానికి అవకాశం కల్పించేటట్లు ఎనిమిది గంటల పని దినం నిబంధన ఉన్న కూడా యజమాన్యం అధిక గంటలు పని చేయించిన చరిత్ర ఉందన్నారు. సెలవు కూడా నోచుకోని దయనీయ స్థితి కార్మిక వర్గానికి ఏర్పడబో తుందని, ఎనిమిది గంటలకంటే అదనంగా పని చేసిన దానికి ఓటి రాబట్టుకోవచ్చు అని ప్రభుత్వాలు నమ్మబలుకు తున్నాయన్నారు. కార్మిక వర్గానికి న్యాయమైన వేతనాలు అందక చాలీచాలని వేతనా లతో బతుకుబండి లాగిస్తు న్నారన్నారు. మరో పక్క దాని కుల సంపద కోటానుకోట్ల రూపాయలు నిత్యం పెరిగిపోతున్నాయని సర్వేలు ఘోషిస్తున్నాయి. అంబానీ కొడుకు ప్రీ వెడ్డింగ్ ఖర్చు రూ.1250 కోట్ల అంబానీ ఆదాని లక్షల కోట్ల సంపద పని గంటలు శ్రమ చేసి సంపాదించారు. చెప్పగలరా శ్రమజీవులకు కనీస వేతనాలు లేవని, మోడీ ప్రభుత్వానికి ఫాసిస్ట్ పాలనకు చరమగీతం పాడాలని 138వ మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం పని చేయాలని, ఈ మేడే ను విజయవంతం చేయాలని కో రారు. ఈ కార్యక్ర మంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపా ధ్య క్షు లు బోయిన్ పల్లి రాము ఆటో కార్మికులు, రాము న యుం , బాలు,రాజు, వెంకటప్ప, మల్లేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన



నర్వ : ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామం పంట పొలాలతో పచ్చగా ఉండాలని. ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. ఆదివారం నర్వ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవ, విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తదితర నాయకులను శాలువాతో సన్మానించారు.మండలంలోని రాయికోడు, జక్కన్నపల్లి గ్రామంలోని గృహ ప్రవేశ కార్యక్రమాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంధ్య, కాంగ్రెస్ నాయకులు డి కృష్ణారెడ్డి, శరణప్ప, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి,రాయికోడు ఆనంద్, గ్రామస్తులు పి అంజనేయులు, కురుమూర్తి, వెంకటన్న, బొజ్జన్న, నర్సింలు, అబ్దుల్ జబ్బార్, తాయప్ప గౌడు తో పాటు ఇతర నాయకులు ,ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భగ్గుమంటున్న.. 'భానుడు'

- ఉక్కపోతతో అల్లాడుతున్న పిల్లలు, వృద్ధులు
- నిర్మానుష్యంగా మారిన రోడ్లు
- ఇంటికే పరిమితమైన జనం





గట్టు : రోజురోజుకు ఎండలు తీవ్ర మవుతున్నాయి. భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. కాలు బయట పెడదామంటే వెన్నులో వణుకు పుడుతుంది. ఏప్రిల్‌లో ఇలా ఉంటే .. వచ్చే మే నెలలో రోహిణీ కార్తెలో ఎలా ఉంటుందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి ఎండ వేడిమితో పాటు ఉక్కపోతతో నాన్న అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపురించింది. సాయంత్రం 6 వరకు భానుడు భగభగ మంటుంటుడటంతో పిల్లలు, వృద్ధులు తట్టుకోలేక విలవిల్లాడుతున్నారు. అయితే పిల్లలు ఒక దగ్గర ఉంటారా .. సందు దొరికితే చాలు రోడ్లు ఎక్కుతున్నారు.. వారిని అదుపు చేయడం తల్లి దండ్రులకు ఇబ్బందులు పడే పరిస్థితి. ఉదయం 9 గంటల లోపే పను లన్నీ చక్కది ద్దుకొని కూలర్స్, ఫ్యాన్ల కింద వాలిపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో తప్పా జనం బయటికి రావడం లేదు. రోడ్లన్నీ నిర్మానుషంగా మా రాయి.. కొబ్బరి బొండాలు , కుల్ డ్రింక్స్ , జ్యూస్‌లు తాగి కొంత ఉపశమానం పొందు తున్నారు. ఇంకా ఐదు రోజులపాటు ఇలానే ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బయటకు రావద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

వెలవెలబోయిన వరి కొనుగోలు కేంద్రాలు



ఊట్కూర్ : వరి పంట సాగుచేసిన రైతులకు ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. రైతులు పండించిన పంట ప్రతి గింజ కొనాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది.. కానీ వరి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం రాకపో వడంతో మండలంలోని ఐదు వరి కొనుగోలు కేంద్రాలు ఉండగా కేవలం ఒక వరి కొనుగోలు కేంద్రానికి మాత్రం వరి ధాన్యం రైతులు తీసుకుని రావడంతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలో దాదాపు 3920 ఎకరాల్లో వరి సాగైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. 23 గ్రామ పంచాయతీలకు గాను మండ లంలో ఐదు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. మండలంలోని తిప్రస్‌పల్లి, పెద్ద జట్రం, ఊట్కూర్ , చిన్నపొర్ల, పులిమామిడి గ్రామాలలో వరి కొనుగోలు కేం ద్రాలు ప్రారంభించారు. ఐదు వరి కొనుగోలు కేంద్రాల్లో పెద్ద జట్రం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం పని చేస్తుంది. పెద్ద జట్రం గ్రామ వరి కొనుగోలు కేంద్రంలో దాదాపు 1127 సంచులు వరి కొనుగోలు చేసినట్లు సమాచారం. మిగతా నాలుగు వరి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం రాకపోవడంతో కొనుగోలు జరగటం లేదని పీఏసీఎస్ సిబ్బంది అంటున్నారు.

విక్రయానికి పక్కరాష్ట్రానికి వరి ధాన్యం..

వరి సాగు చేసిన రైతులు ప్రభుత్వం కల్పించే మద్దతు ధర కన్నా పక్క రాష్ట్రం కర్నాటకలోని రైయిచూర్ లో క్వింటాల్ వెంబడి రూ. 500 నుంచి 600లు ఎక్కువ ఉండడంతో రాయచూరుకు వరి ధాన్యం తరలించడానికి రైతులు ఆసక్తి చూయిస్తున్నారని, దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని రైతులు తీసుకున్న రావడానికి వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఏ గ్రేట్ వరి ధాన్యం మద్దతు ధర రూ. 2203 బీ గ్రేడ్ వరి ధాన్యం మద్దతు ధర రూ. 2186 ఉన్నట్లు పీఏసీఎస్ సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర లేదా రాయచూర్‌లో దాదాపు రూ.2600 నుంచి రూ .2800 ధరలు పలుకుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ప్రైవేట్ వ్యాపారస్తులకు వారి ధాన్యం అమ్మడానికి రైతులు అసక్తి చూయిస్తున్నట్లు సమాచారం. ప్రైవేట్ వ్యాపారస్తులు వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రైవేట్ వ్యాపారస్తులకు లేదా రాయచూర్‌లో వరి ధాన్యం అమ్మడానికి రైతులు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పక తప్పదు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యేలు





ఊట్కూర్/ ధరూర్ : ఊట్కూర్ మండలంలోని ఎడవెల్లి , పులిమామిడి , బిజ్వర్ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకల్లో మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకటి శ్రీహరి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని చిన్నిరెడ్డి పల్లి , కేటీదొడ్డి, మండలంలోని ఇర్కిచేడు , సోంపురం గ్రామాలలో ఆదివారం జరిగిన వివాహవేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మోతిలాల్ , బీఆర్ఎస్ నాయకులు భగవంతుడు, జలంప్ప, ఖాజా, ఖాసీం, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీజేపీ ప్రచారం



మరికల్ : మరికల్ మండలంలోని కన్మనూర్, పెద్ద చింతకుంట , పల్లె గడ్డ, మాధవార్ తీలేరు , పలు గ్రామాలలో మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డీకే అరుణ గెలిపే ధ్యేయంగా పనిచేస్తామని, మరొకసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని బీజేపీ ఓబీసీ మరికల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, తీలేరు గ్రామంలో బూత్ అధ్యక్షులు రఘుగౌడ్ తెలిపారు. మరికల్ మండలంలోని కన్మనూరులో సురేందర్ గౌడ్, తీలేరులో రఘు గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. అందుకు ఓటర్ ఆలోచించి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కె.నగేష్, సీ.హెచ్ మల్లేష్, ప్రధాన కార్యదర్శులు అవిటి సురేష్, భరత్, రమేష్, సాయి, శివరాజ్ జైపాల్, శ్రీకాంత్, బీ. నరేందర్, కే కేశవులు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళి..



ఊట్కూర్ : మండలంలోని ఎడివెల్లి గ్రామంలో రిపోర్టర్ రాము మాతృమూర్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దంపతులు మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు . బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంబడి కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సైబర్ నేరస్థుడికి రిమాండ్



జోగులాంబ గద్వాల : ప్రభుత్వ అధికారినంటూ హోటల్స్, రెస్టారెంట్స్, క్లినిక్స్‌కు ఫోన్ చేసి యూపీఐ ద్వారా డబ్బులు వేయించుకుంటున్న సైబర్ నేరస్తుడిని గద్వాల్ పట్టణ పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చారు. నిందితుడు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆటెండర్‌గా పనిచేస్తున్నప్పుడు హోటల్స్, రెస్టారెంట్స్ వారు పర్మిషన్‌లు, రెన్యువల్ ఎలా చేసుకుంటారో తెలుసుకున్న అనుభవంతో తమ ఫోన్ నెంబర్‌ను ప్రభుత్వ అధికారి పేరుతో ట్రూకాలర్ గా సెట్ చేసుకొని హోటల్స్, రెస్టారెం ట్స్‌కు కాల్ చేసి ట్రేడ్ లైసెన్స్, తదితర డాక్యుమెంట్స్ చూపించాలని , వాట్సాప్ చేయమని అడుగుతూ ద్వారా యూపీఐ ద్వారా డ బ్బులు కొల్లగొట్టిన సైబర్ నేరస్తుడిని గద్వాల్ పట్ట ణ పోలీసులు అరెస్టుచేసి రిమాండ్ కు తరలించారు.

కేసుల వివరాలు..

ఏప్రిల్ 24న కొత్తకాపు శరత్‌చంద్రరెడ్డి (27) వృత్తి - బిజినెస్ , రెసిడెన్స్ న్యూ హౌసింగ్ బోర్డుకు చెందిన ఆయన గద్వాల్ పట్టణ పోలీస్ స్టేషన్‌కు వచ్చి నాకు హౌసింగ్ బోర్డులో ఫుడ్ వరల్డ్ రెస్టారెంట్ కలదని, రెస్టారెంట్ కు సంబంధించి ఏటా మున్సిపల్ ఆఫీసులో రెన్యూవల్ చేయించాలని 16/04/2024 శుక్రవారం సాయంత్రం 06:45గం"ల సమయంలో తన మొబైల్ నెంబర్‌కు 6305468441 నుంచి ఫోన్ చేసి నేను మున్సిపల్ కమీషనర్ ను మాట్లాడుతున్నా, మీ రెస్టారెంట్ రెన్యూవల్ చేయించుకోవాలి, ప్రతిది మేము గుర్తు చెయాలా అని తిడుతున్నాడని అయితే అది తాను నిజమే అనుకొని రేపు ఆఫీసుకు వచ్చి కడతాను అని చెప్పినా, అంత టైం లేదు కలెక్టర్ మేడమ్ తిడుతుంది ఫోన్ పే చేయ్యమని చెప్ప గా 9080489174 అనే నెంబర్‌కు రూ.7,000లు తన నెంబర్ నుంచి ట్రాన్స్ఫర్ చేసినట్లు తెలిపారు. మరుసటి రోజు 17/04/2024న వాట్సాప్ వాయిస్ మెసేజ్ పెట్టాడు..దానిని ఓపెన్ చేసి చూడగా మా వాళ్లు మీ రెస్టారెంట్ దగ్గరికి రెన్యూవల్ పేపర్స్ తెచ్చిస్తారు రూ.500లు ఫోన్ పే చేయాలని అడుగగా తనకు అనుమానం వచ్చి ఫోన్ చెయ గా తన నంబర్‌ను బ్లాక్ లో పెట్టినట్లు తెలిపారు. వెంటనే నేను సైబర్‌క్రైంకు ఫోన్ చేసి అట్టి వ్యక్తి పై ఫిర్యాదు నమోదు చేయగా వారు అక్నాల్డ్జిమెంట్ కార్డు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అట్టి వ్యక్తిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా గద్వాల్ పట్టణ ఎస్సై క్రైమ్ నెంబర్ :115/2024 , 419, 420, 170, 506 ఐపీసీ 66-డైట్ ఆక్ట్‌గా కేసు నమోదు చేశారు. ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు.. గద్వాల్ సీఐ బీం కుమార్ విచారణ చేపట్టారు.

నిందితుడి వివరాలు..

బిల్ల నాగేశ్వరరావు తండ్రి బిల్ల నారాయణ (33) కులం పిచ్చకుంట్ల , వృత్తి వ్యవ సాయ కూలీ, కార్ డ్రైవర్ నివాసం ఇంటి నెంబర్ 1-126 రావుచంద్రపురం గ్రామం, బీ.కోడూరు మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,

నిందితుడిపై గతంలో నమోదైన కేసుల వివరాలు..

తెలంగాణలో ఫిబ్రవరి నెలలో మహ బూబ్ నగర్, వరంగల్, రాజేం ద్రనగర -హైదరాబాద్, నారాయణ గూడ- హైదరాబాద్, అత్తాపూర్- సైబరాబాద్, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ లలో మున్సిపల్ ఆఫీసర్ అని చెప్పుకుంటూ 9391886913 , 6305468441 మొబైల్ నెంబర్లు ఐఎంఈ నెంబర్‌లు 864277052357778, 864277052357760లు ఉపయోగించి వారి నుంచి డబ్బులు వేయించుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ ఒంగోలులో బస్ స్టాండ్ దగ్గర గల మెడి స్కిన్ క్లినిక్ ఫోన్ నెంబర్ తీసుకొని తన ఫోన్ నెంబర్ 6305468441 నుంచి కాల్ చేసి ట్రేడ్ లైసెన్సు రెన్యూవల్ చేసుకోమని చెప్పి మహిళతో వివిద అకౌంటులకు రూ.10,400లు డబ్బులు వేయించుకున్నాడు. ఈ విషయంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో క్రైమ్. నం.264/2024 యూఎస్ 420ఐపీసీ 66, డైట్ ఆక్ట్‌గా కేసు నమోదైంది. 2023 లో అనంతపురం జిల్లాలోని గుంతకల్ టౌన్‌లో క్రైమ్ నంబర్ 95/2023 యూఎస్ 419,420, 170,384 504,506 ఐపీసీ కింద కేసు నమోదైంది. కడప వన్‌టౌన్ ఏరియాలో క్రైమ్ నంబర్ యూఎస్ 403/2023 419, 420 ఐపీసీ కింద కేసు నమోదు కాగా జైలు కి వెళ్లి బెయిల్ పై వచ్చాడు. 2021లో బద్వేల్ ఏరియాలో ఒక అమ్మాయి తో పరిచయం చేసుకొని అమ్మాయితో సన్నిహితంగా ఉండి ఆమెకు లోన్ ఇప్పిస్తానని చెప్పి ఆమెతో డబ్బులు వసూలు చేయగా ఆ అమ్మాయి బద్వేల్ రూరల్ పీఎస్‌లో కేసు పెట్టగా క్రైమ్ నెంబర్-163/2021 యూఎస్ 420,506 ఐపీఈగా కేసు నమోదైంది.

నేరం చేసిన విధానం ..

తేది .16.04.2024 రోజు సాయంత్రం సమయంలో తన మొబైల్‌లో ట్రూ కాలర్‌లో తన సిమ్ 6305468441నకు గద్వాల్ మున్సిపల్ కమిషనర్ అని ఎవ్వరికీ అనుమానం రాకుండా సేవ్ చేసుకొని మొదటగా హిమాలయ రెస్టారెంటు గద్వాల్ కు ఫోన్ చేసి నేను గద్వాల్ మున్సిపల్ కమిషనర్‌ను మాట్లాడుతున్నా మీ హిమాలయ రెస్టారెంటు పర్మిషన్ టైం అయిపోయింది మీరు రెన్యువల్ చేయించుకోవాలని చెప్పగా అప్పుడు దానికి వారు సార్ మేము ఆల్రెడీ రెన్యువల్ చేయించుకున్నమని చెప్పగా సరే మీరు రెన్యవల్ చేయించుకున్న కాగితాలు నాకు పెట్టమన్నాడు. అట్టి కాగితాలను వాట్సాప్‌లో పెట్టారు.. సరే మీరు ఇలా టైమ్ కి చేయించుకోండి అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. 16.04.2024 సాయంత్రం 06:45 గంటల సమయంలో తన మొబైలు నెంబర్ 6305468441 నుంచి ఫుడ్ వరల్డ్ రెస్టారెంట్ గద్వాల్‌కి ఫోన్ నెంబర్‌కి కాల్ చేసి నేను గద్వల మున్సపల్ కమిష నర్‌ను మాట్లాడుతున్నా మీ రెస్టారెంట్ రెన్యువల్ చేయించుకోవాలని, ప్రతిది మేము గుర్తు చెయ్యాలా అని చెప్పగా.. అందుకు వారు రేపు ఆఫీస్ కి వస్తాను సార్, తమరితో మాట్లాడి కట్టుకుంటామని చెప్పారు. అంత టైమ్ లేదు కలెక్టర్ మేడం తిడుతుంది ఫోన్ పే చేయమని చెప్పి తన 9080489174 ఫోన్ నంబర్‌కు మున్సిపల్ లైసెన్స్ ప్రాసెస్ గురించి-1200/- రూపాయలు, మున్సపల్ లైసెన్స్ చేసిన మేడంకు, మాకు- 1500 రూపాయలు ,ఇట్టి మున్సిపల్ ఆఫీస్ లో పనిచేస్తున్న పిల్లలకు రూ.720లు, మొత్తం రూ.3420లు పంపమని చెప్పగా, ఫుడ్ వరల్డ్ రెస్టారెంట్ వారు అట్టి నెంబర్‌కు డబ్బులు రూ.3420లు పంపించారు. తర్వత మళ్లీ నిందితుడు మున్సిపల్ లైసెన్సకి రూ.2000లు, లేబర్ లైసెన్స్ కోసం రూ.1600లు అవుతుంది స్కానర్ ఫోటో పెడుతా డబ్బులు పంపు అనగా సరే అని చెప్పగా నిందితుడు నెల్లూరు బస్టాండ్ లో ఒక షాపు దగ్గర స్కానర్ గల వ్యక్తితో మా బంధువులు డబ్బులు పంపిస్తారని, నాకు చాలా అవసరం ఉన్నది. మీ ఫోటో స్కానర్ కు డబ్బులు వేయించుకుంటానని చెప్పి అట్టి స్కానర్‌ను నిందితుడు గద్వాల్ ఫుడ్ వరల్డ్ రెస్టారెంట్ సెల్ నెంబర్ 7801000154కు స్కానర్ ఫోటో పెట్టి డబ్బులు పంపమని చెప్పగా అట్టి స్కానర్‌కు రెస్టారెంట్ వారు రూ.3600 పంపించారు. తర్వాత తేదీ.17.04.2024 రోజు నిందితుడు రెస్టారెంట్ మొబైలు 7801000154 కు ఫోన్ చేసి మా వాళ్ళు మీ యొక్క రెస్టారెంట్ దగ్గరకు రెన్యువల్ పేపర్స్ తెచ్చిస్తారు 500/- రూపాయలు ఇవ్వమని వాట్సాప్‌లో వాయిస్ మెసేజ్ పంపగా రెస్టారెంట్ వారికి అనుమానం వచ్చి మీరు నిజమైన మున్సిపల్ కమిషనర్ కాదని తిట్టగా ఫోన్ కట్ చేసి ఫోన్ నెంబర్‌ని బ్లాక్ చేశాడు. తేదీ 27.04.2024 ఉదయం 08:00 గంటలకు గద్వాల్ నందు చాలా హోటల్స్ , రెస్టారెంట్స్ , క్లినిక్స్ వాటి మొబైలు నంబర్లు తీసుకొని మున్సపల్ కమిషనర్‌గా నటించి డబ్బులు సంపాదించాలని గద్వాల్ కు వచ్చి బస్టాండ్ పరిసరాలలో తీరుగుతుండగా నమ్మదగిన సమచారంతో పోలీసులు నిఘా వేసి పట్టుకున్నారు. అతడి నుంచి మొబైల్ ఫోన్, రెండు జియో సిమ్ కార్డ్స్(ఫోన్ నంబర్స్ 630 5468441, 9391886913) స్వాధీనం చేసుకొని నిన్న రాత్రి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.